LVPEI

So that all may see

L V Prasad Eye Institute

పత్రికా ప్రకటన

# యాసిడ్ దాడి బాధితుల చూపు పునరుద్ధరణలో ఆశనిస్తున్న విప్లవాత్మక పరిశోధన

*ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ సహకారంతో వైద్య విచారణలు*

**హైదరాబాద్, జులై 15, 2019:** కంటిలో రసాయనిక కాలినగాయాల చికిత్సకు ఒక విప్లవాత్మక విధానం వైద్య విచారణలను ప్రారంభిస్తున్నది. మొట్టమొదటిసారి, టిష్యూ మెత్తబరిచే ఎంజైమ్ – కొల్లాజెనాసెను యాసిడ్ దాడుల లేదా పారిశ్రామిక ప్రమాదాల బాధితులైన రోగులకు వాడతారు. మొట్టమొదటి మానవ విచారణ రోగుల స్వంత మూల కణాలను నష్టాన్ని సరిచేయడానికి మరియు రోగి యొక్క దృష్టిని పునరుద్ధరించడానికి అనుమతిస్తూ, కంటిలోని అంతర్లీన కణజాలాన్ని మెత్తబరచడంలో ఎంజైమ్ ఎంత సమర్ధవంతంగా ఉంటుందో పరీక్షిస్తుంది.

30మంది రోగులు భాగం తీసుకుంటున్న విచారణకు దృష్టి సమస్యలున్నవారికి సహాయపడే సంస్థలకు మద్దతునిచ్చే ఒక **యూకే స్వచ్ఛంద సంస్థ ఉల్వేర్ స్క్రాఫ్ట్ ఫౌండేషన్** నిధులను సమకూరుస్తున్నది. ఇది **ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, హైదరాబాద్ లోని డా సయస్ బాసు (క్లినీషియస్) మరియు డా వివేక్ సింగ్ (సైంటిస్ట్)** సహకారంతో చేయబడుతుంది.

కార్నియాకు కొల్లాజెనాసె పెట్టడంవలన అక్కడి స్టెమ్ సెల్స్ ఏవిధమైన నష్టాన్నైనా మరమ్మత్తు చేయనిస్తూ, అంతర్లీన టిష్యూని మెత్తబరుస్తుందని ఈ సంవత్సరం మొదట్లో యూకేలోని న్యూకాసిల్ యూనివర్సిటీ బృందం చూపించిన పరిశోధనను ఈ వైద్య విచారణ అనుసరిస్తుంది. "విచారణకు అనువైన పాల్గొనేవారిని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలోని ఒక అంచనా బృందంచే కఠినమైన వైద్య మరియు నైతిక ఆమోదం పొందిన తరువాత ఎంపిక చేయబడతారు. విచారణ ఫలితాలు 2021నాటికి వెలువడవచ్చు," అన్నారు **డా సయస్ బాసు, డైరెక్టర్, సెంటర్ ఫర్ ఆక్యులర్ రీజెనరేషస్, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ.**

"ఈ విచారణ విజయవంతమైతే, లింబల్ మార్పిడి ఉపయోగం, దీర్ఘకాల ఫాలో-అప్ అవసరంలేకుండా ఆల్కలీ కాలినగాయాల రోగులకు చికిత్సచేయడంలో సమయాన్ని మరియు డబ్బును ఆదా చేయగలదు," అన్నారు **ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో లీడ్ సైంటిస్ట్ డా వివేక్ సింగ్.**

ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా దాదాపు రెండు మిలియన్ల ప్రజలు కార్నియా సంబంధిత గాయంతో అంధులవుతున్నారు. ఇందులో ప్రతి 5 కేసులలో ఒకటికి కంటికయిన రసాయనిక కాలినగాయాలు కారణమవుతున్నది. టిష్యూను మెత్తబరిచే ఎంజైమ్ కొల్లాజెనాసె గాయం తరువాతి కార్నియా స్టెమ్ సెల్స్ నష్టాన్ని నివారించగలుగుతుంది, రోగులు తమ చూపు పోగొట్టుకోకుండా నివారిస్తుంది. ప్రతి సంవత్సరం యాసిడ్ దాడితో

సహా రసాయనిక కాలినగాయాలతో చూపు పోగొట్టుకుంటున్న దాదాపు 500,000 ప్రజలకు ఇది ఆశాభావాన్ని కలుగజేస్తున్నది.

**అధ్యయన డైరెక్టర్ మరియు న్యూకాసిల్ యూనివర్సిటీలోని టిష్యూ ఇంజినీరింగ్ నాయకుడు ప్రొఫెసర్ ఛే కొన్నోస్** మాట్లాడుతూ: " స్టెమ్ సెల్స్ మార్పిడి చేయవలసివచ్చే ప్రస్తుత విధానాలతో పోల్చిచూస్తే ఈ చికిత్స సాధారణత మరియు ఖర్చు తక్కువకావడం ఒక మార్పు తెచ్చే పరిణామం. ప్రపంచవ్యాప్తంగా కార్నియా కాలినగాయాలకు చికిత్సనందుకోగల రోగుల సంఖ్యను అత్యధికంగా పెంచుతుంది. ఇతర వ్యాధులకుకూడా అన్వయించవచ్చు" అన్నారు.

వైద్య విచారణ వెనుక ఉన్న సాంకేతికత: న్యూకాసిల్ బృందం చేసిన ముందు పరిశోధన రసాయనిక కాలినగాయాల ప్రభావాలను పునఃసృష్టించి, కార్నియాలో గాయపడిన, గట్టిపడిన ప్రాంతాలు స్వల్ప మరియు స్థానీకరించిన కొల్లాజెనాసె మోతాదునుపయోగించి చికిత్స చేసారు. ఎంజైమ్ ఆ ప్రాంతాన్ని తిరిగి తేలికగా వంగగలిగేటట్లు చేసింది, రోగి స్వంత స్టెమ్ సెల్సుకు మద్దతునిచ్చి, స్వస్థత చేకూర్చగలిగింది.

సంబంధిత చికిత్సల వాడకానికై కొల్లాజెనాసె తయారీ యూఎస్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ మరియు యూరోపియన్ మెడిసిన్ ఏజెన్సీలచే ఇప్పటికే ఆమోదించబడి ఉన్నది. అందుకే దానిని వైద్య విచారణకు బృందం త్వరితంగా తీసుకోగలిగారు.

**న్యూ కాసిల్ యూనివర్సిటీలో రిసెర్చ్ ఫెల్లో మరియు పరిశోధనకు ముఖ్య రచయిత డా రికార్డో గౌవేయా** ఈ తరువాతి దశపట్ల అత్యంత ఆశాభావంతో ఉన్నారు: "రోగులకు ప్రయోజనం చేకూర్చే మరియు జీవితాలను మెరుగుపరిచే ఒక కొత్త చికిత్సను రూపొందించడానికి ఒక వైజ్ఞానిక ఆవిష్కరణనుపయోగించే బెంచినుంచి మంచానికి ప్రాజెక్టులో పాలుపంచుకోవడం ఒక శాస్త్రవేత్తగా అనూహ్యంగా ప్రతిఫలదాయకమైనది. అటువంటి పని ఉల్వెర్ స్క్రాఫ్ట్ వంటి ఒక పౌర సామాజిక సంస్థ మద్దతువలన సాధ్యమైనప్పుడు ఇది ప్రత్యేకంగా వర్తిస్తుంది."

పూర్వ పరిశోధన: https://www.nature.com/articles/s41467-019-09331-6

**ఉల్వెర్ స్క్రాఫ్ట్ ఫౌండేషన్**

ఉల్వెర్ స్క్రాఫ్ట్ ఫౌండేషన్ 1973లో దృష్టి సమస్యలున్న ప్రజలకు సహాయపడటానికి ఒక స్వచ్ఛంద సంస్థగా స్థాపించబడింది. ఇది కంటి వ్యాధుల నిర్ధారణ మరియు చికిత్సలలో పరిశోధనకు మద్దతునిస్తుంది, మరియు వైద్య పరికరాలు మరియు సౌకర్యాలకు నిధులు సమకూరుస్తుంది.

ఈ-మెయిల్: Joyce Sumner via foundation@ulverscroft.co.uk

వెబ్-సైట్: www.ulverscroft-foundation.org.uk/

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) 1986-87 హైదరాబాద్ లో ఒక లాభాపేక్ష లేని, ప్రభుత్వేతర, సామాజిక దృక్పథమున్న సమగ్ర నేత్ర సంరక్షణా సంస్థగా స్థాపించబడింది. ఎల్విపిఇఐ రెండు ట్రస్టుల ద్వారా నిర్వహించబడుతున్నది – ది

హైదరాబాద్ ఐ ఇన్స్టిట్యూట్ మరియు ది హైదరాబాద్ ఐ రిసెర్చి ఫౌండేషన్. సంస్థ అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం మరియు విజన్ 2020: ది రైట్ టు సైట్ కార్యక్రమానికి ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐకి పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్ధ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి.

ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఆవరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్లో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రం; భుబనేశ్వర్, విశాఖపట్నం మరియు విజయవాడలలో 3 తృతీయశ్రేణి కేంద్రాలు; 19 ద్వితీయశ్రేణి కేంద్రాలు; మరియు 180 దృష్టి కేంద్రాలున్నాయి.

**మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి:**

డా శ్రీదేవి యడవల్లి, హెడ్ – కమ్యూనికేషన్స్ అండ్ కార్పోరేట్ రిలేషన్స్,

ఫోన్: +91 040 23547254, +91 040 30612444; Mobile: +91 9849171895

ఈమెయిల్:: ysreedevi@lvpei.org వెబ్-సైట్: www.lvpei.org